# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది: 1 జూలై, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఇసుక కేంద్రాల్లో పనిచేసిన 1922 మంది ఉద్యోగులను కొనసాగించాలని కోరుతూ...**

**ఆర్యా,**

రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని ఎపిఎండిసి ద్వారా అమలు జరుపుతున్నది. అందుకు అవసరమైన సిబ్బందిని జి.వో. నెం. 70 ద్వారా 1922 మంది ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వమే అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించింది. ఈ ఉద్యోగులంతా మొదట రెడ్డి ఎంటర్‌ప్రైజెస్, తరువాత జెసి ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టుకు అప్పజెప్పారు. కరోనా కష్టకాలంలో కూడా ఈ ఉద్యోగులంతా నదులు, వాగులు, వంకలు, స్టాక్ యార్డుల్లో పని చేశారు. జెసి ప్రైవేట్ లిమిటెడ్ తమిళనాడు వాళ్ళతో ఇసుక విక్రయాలు జరుపుతున్నది. జెసి ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అవుట్ సోరింగ్‌లో పని చేస్తున్న 1922 మంది ఉద్యోగులను తొలగించడం సరైంది కాదు. మీరు స్థానికులకే ఉద్యోగాలని ప్రకటించి ఉన్నారు. కానీ దానికి విరుద్ధంగా ఇది జరిగింది. కనుక తక్షణమే ఎపిఎండిసిలో నియమించబడి పనిచేస్తున్న 1922 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కొనసాగించాలని కోరుతున్నాం. కాంట్రాక్టరు, కంపెనీ మారినా అందులో పని చేసే ఉద్యోగులను, కార్మికులను మార్చరాదనే చట్టం ఉంది. కంపెనీ వీళ్ళను తొలగించి కొత్త వారిని పెట్టుకోవడం చట్ట విరుద్ధం. అందుకు ప్రభుత్వం జి.వో. ఇవ్వడం తప్పు. కనుక తీసివేసిన ఉద్యోగులను వెంటనే నియమించాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి